

మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. పక్కన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా, మాజీ ఎమ్మెల్యేలు వనమా, మెచ్చా, హరిప్రియ

# కేసీఆర్ చరిత్రను చెరపలేరు..

## బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌దే..

- ఢిల్లీ పెద్దల చేతుల్లో సీఎం రేవంత్‌రెడ్డి జుట్టు
- రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- దీక్షా దివస్ సందర్భంగా కొత్తగూడెంలో భారీ బైక్ ర్యాలీ
- తెలంగాణ తల్లి, అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు
- పాల్గొన్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా, మాజీ ఎమ్మెల్యేలు వనమా, హరిప్రియ, మెచ్చా

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా.. చావు చివరి అంచుల వరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ అని, ఆయన చరిత్రను ఎవరూ చెరపలేరని భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తొలుత నాయకులు తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు. అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షా దివస్ శిబిరం వద్ద ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచి తెచ్చుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశ చరిత్ర పటంలో తెలంగాణకు ఒక ప్రత్యేకతను తీసుకొచ్చిన చరిత్ర ఆయనదని కొనియాడారు. 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో 33 జిల్లాలను చేసి ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో జరిగినంత అభివృద్ధి జరగలేదన్నారు. జాతీయ పార్టీలను చూసి ఓట్లు వేసే రోజులుగా పోయాయని, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జుట్టు ఢిల్లీ పెద్దల చేతుల్లో ఉందని, అందుకే ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిలపడ్డారని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలో చేసిందేమీ లేక సంబురాలు చేసుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అనంతరం ఉద్యమ నాయకులను ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, నాగమణి, ప్రకాశ్‌రావు, సిరిమల్లె సత్యనారాయణ, వనమా రాఘవ, అన్వర్‌పాషా, మోదె భాస్కర్, అనుదీప్, హుస్సేన్ పాల్గొన్నారు.



కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ శ్రేణుల మోటారు సైకిళ్ల ర్యాలీ

### దమ్మున్న నేత కేసీఆర్



ఉద్యమ పోరులో ఢిల్లీ పెద్దలను గడగడలాడించి తెలంగాణను తెచ్చుకున్న దమ్మున్న నేత కేసీఆర్. రాష్ట్రం కోసం ఎన్నో పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని, వలస వాదుల నుంచి తెలంగాణ బిడ్డలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పోరాడి రాష్ట్రాన్ని సాధించారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులు ఇప్పుడు వాటిని అమలు చేయలేక చేతులెత్తుస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో భద్రాద్రి గుమ్మంపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. గులాబీ సైనికులు ఈరోజు ఇంతమంది దీక్షా దివస్‌కు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మనతో నడిచిన వారికే టికెట్లు ఇచ్చి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**–బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

### వచ్చే ఎన్నికల్లో విజయం మాదే..



కాంగ్రెస్‌లో ఉన్నా అప్పటి టీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపి.. ఉద్యమ నేత కేసీఆర్‌ను పరామర్శించడానికి వెళ్లాను. నా కొడుకు రాఘవ నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. అలాంటి ఉద్యమ చరిత్ర మాకుంది. పాల్వంచలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒక కాలనీకి అప్పట్లోనే కేసీఆర్ నగర్ అని పేరు పెట్టాను. వనమాని నమ్ముకున్న వారికి అన్నీ విజయాలే. వచ్చే ఎన్నికల్లో మాదే విజయం.

**–మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

### కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి



సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. తెలంగాణను మలుపు తిప్పిన చరిత్ర ఆయనది. అలాంటి చరిత్ర దేశంలోనే ఏ నాయకుడికీ లేదు. అందుకే ఆయన దేశానికి ఆదర్శంగా నిలిచిపోయారు. ఆయన ఆనవాళ్లు చెరిపే వారు ఇంకా పుట్టలేదు. రాబోయే రోజులు బీఆర్‌ఎస్‌వే. వచ్చే ఎన్నికల్లో వందకు వంద సీట్లు మనమే గెలవబోతున్నాం.

**–మెచ్చా నాగేశ్వరరావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే**

### విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో..



విద్యార్థి దశ నుంచే తెలంగాణ రాష్ట్ర సాధన గురించి, కేసీఆర్ చేస్తున్న పోరాటం గురించి తెలుసుకున్నా. కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు నడిపిన నేత. కాంగ్రెస్ సర్కారుకు కూలిపోయే రోజులు దగ్గర పడ్డాయి. ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ రావాలి.. కారు పార్టీ గెలవాలి అంటున్నారు. అలాంటి ఉద్యమ పార్టీ మళ్లీ పోరాటం ద్వారానే ప్రభుత్వాన్ని సాధించుకుంటుంది. మళ్లీ కేసీఆర్ సీఎం కావడం తథ్యం.

**–బానోతు హరిప్రియానాయక్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే**

### ఉచిత కరెంటు వట్టిమాటే..



కాంగ్రెస్ అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చింది. ఉచిత కరెంటు వట్టిమాటే. మూడు నెలల తర్వాత మళ్లీ బిల్లులు వస్తున్నాయి. ఉద్యమ నాయకుడి భార్యగా నన్ను మాజీ మంత్రి వనమా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చేశారు. చాలా మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు వెళ్లిపోయారు. నన్ను దించాలని చూసినా ఏమీ చేయలేక పోయారు.

**–కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్**



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ వద్దిరాజు, బీఆర్‌ఎస్ నేతలు

### కేసీఆర్‌తో కలిసి నడిచాం..



6వ తరగతి నుంచే ఉద్యమ చరిత్ర నాది. మాజీ సీఎం కేసీఆర్‌తో వందలసార్లు కలిసి ఉద్యమంలో పాల్గొన్నా. ఏళ్ల తరబడి పోరాటాలు చేసిన ఘనత ఉంది. చరిత్ర పుటల్లో నిలిచిపోయేది తెలంగాణ ఉద్యమం. తెలంగాణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మహా వ్యక్తి కేసీఆర్. మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చూడాలనేది అందరి కోరిక.

**–దిండిగల రాజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్**

### పదవులు వదులుకున్న వ్యక్తి కేసీఆర్



కేసీఆర్‌కు పదవి ముఖ్యం కాదు. అందుకే ఎన్నో పదవులను త్యాగం చేశారు. చావు నోట్లో తలపెట్టి మరీ రాష్ట్రాన్ని సాధించారు. కేంద్రం సహకరించకపోయినా నిధులు సమకూర్చుకుని జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించారు. అదే కేసీఆర్ మార్క్. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కేసీఆర్‌దే విజయం.

**–మానే రామకృష్ణ, భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి**

### కేసీఆర్ సీఎం అయ్యాకే చనిపోతా..



ఇప్పుడు నాకు 75 ఏళ్లు. మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యాకే చనిపోతా. అప్పటి వరకు నేను చావను. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌ను ఖమ్మం సబ్ జైలులో పెట్టినప్పుడు చూడడానికి వెళితే పోలీసులు రాకుండా అడ్డుకున్నారు. ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఎన్నో నిర్బంధాలు అనుభవించానని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తోందన్నారు.

**–తూత నాగమణి, ఉద్యమ నాయకురాలు, దమ్మపేట**



తెలంగాణ ఉద్యమ నాయకుడు దిండిగల రాజేందర్‌ను సన్మానిస్తున్న నేతలు



అమరవీరుల స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కొత్తగూడెంలో దీక్షా దివస్‌కు హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు












## అత్యంత నిరుపేదలకే 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

### టెలీకాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : పేదలలో అత్యంత నిరుపేదలను గుర్తించి వారికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, అశ్వారావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం, చర్ల మండలాలు మారుమూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్‌వర్క్ సమస్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరత ఉన్నందున.. బూర్గంపాడు మండల డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత ఆ రెండు మండలాల డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. దీనిని భద్రాచలం ఆర్డీవో పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపికలు చేపట్టాలన్నారు. తహసీల్దార్లు గుర్తించిన పేద వారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో గిరిజనేతరులకు విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్


The wait for a good time to bring home your new car is over. Drive away your favorite tech-loaded and inspiringly designed Kia with astounding benefits. Rush to your nearest dealership and grab the deal before stocks run out.

| Model | Variants | Ex-showroom price | Special offer price* |
|---|---|---|---|
| Sonet | D1.5 6AT GTX Plus | ₹ 15,56,900 | ₹ 14,56,999 |
| | D1.5 6MT HTE (O) | ₹ 9,99,900 | ₹ 9,59,999 |
| | D1.5 6MT HTK Plus | ₹ 11,61,900 | ₹ 10,61,999 |
| | D1.5 6MT HTX(Old Trim) | ₹ 12,39,900 | ₹ 11,34,999 |
| | D1.5 iMT HTX(Old Trim) | ₹ 12,84,900 | ₹ 11,84,999 |
| | G1.0T iMT HTK Plus | ₹ 10,74,900 | ₹ 9,99,999 |
| | G1.0T iMT HTX | ₹ 11,71,900 | ₹ 10,75,999 |
| Seltos | GTX Plus AT 1.5 Diesel | ₹ 19,99,900 | ₹ 18,07,999 |
| | GTX Plus DCT 1.5T Petrol | ₹ 19,99,900 | ₹ 18,03,999 |
| | HTK 1.5 Diesel | ₹ 13,87,900 | ₹ 12,03,999 |
| | HTK Plus 1.5 Diesel (W/o Sunroof) | ₹ 15,62,900 | ₹ 13,62,868 |
| | HTX 1.5 Diesel | ₹ 17,03,900 | ₹ 14,87,999 |
| | HTX 1.5 Petrol | ₹ 15,46,900 | ₹ 13,61,999 |
| | HTX Plus 1.5 Diesel | ₹ 18,83,900 | ₹ 16,63,999 |
| Carens | D1.5 6MT Prestige 7 | ₹ 14,14,900 | ₹ 13,09,999 |
| | D1.5 6MT Prestige Plus 7 | ₹ 15,59,900 | ₹ 14,48,999 |

Automotive Kia
Nagole | Hitech City | Secunderabad | RC Puram | AS Rao Nagar | Khammam
70297 70297
Terms & condition apply. *Special offer price is inclusive of consolidated benefits on the above-mentioned variants.